

బ్రదర్ బ్రాండ్ జనుపనార తివాచీలు
ప్రత్యేకంగా శ్రేష్ఠమైన జనపనారనుండి మోటు వాడకమునకు పనికి వచ్చునట్లు తయారు చేయబడినవి
వివిధములైన వెడల్పులు, పొడవులు తూకములలో, అనేక రకములుగా తయారైనవి.
కాంపిల్లుకు ఇతర వివరములకు వ్రాయండి.

SHREE HANUMAN JUTE MILLS
8, Dalhousie Square, East, Calcutta, INDIA

డిమాండ్ ఇండియాకు సోల్ సెల్లింగ్ ఏజంట్లు: గ్రహామ్స్ ట్రేడింగ్ కంపెనీ (ఇండియా) లి., 311, లింగిచెట్టి వీధి, మద్రాసు
టెలిఫోన్: 3401, గ్రామ్స్: "GRAHAMS"
ఆంధ్ర, హైదరాబాద్ స్టేటుకు:
సి. యేడెడ్ ప్రేడింగ్ కార్పొరేషన్
20/352, జెనెంటు రోడ్డు,
బ్రాంగోపేట, వి. వి. విజయవాడ-2.
ఫోన్: 430 గ్రామ్స్. "Endeavour"



కుష్ఠు-బొల్లి
చికిత్సకు గ్యారంటీ × కేట్లాగు ఉచితం
రు 1000 బహుమానం
గడువులేదని ఋజువుచేయువారికి
జయరాం & కో., పసలపూడి.
రామచంద్రపురం తాలూకా తూగో జిల్లా.

నారసింహ లేహ్యము
బంగారుతో చేరినది. మేహము, నిక్కాక, నిస్సత్తువ, శుక్లస్వప్నం, అతిమూత్రం హరించి బలమును వీర్యవృద్ధిని కలిగించును 20తు॥ డబ్బీ రు 3-4-0 పోస్టేజి అ 12
ఎ. సి. ఎ. అండ్ కో., "ఆయుర్వేదసమాజం"
పేరేపల్లి :: నెల్లూరుజిల్లా

బహిష్టు
"డిపి 2 బ్బ" (Regd No CDL/698) ఏ కారణమువల్లైనను ఎప్పుడైనను ఆగిన బహిష్టును గ్యారంటీగా వెంటనే ఆగిపోయేటట్లు చేసేది తృప్తి పొందియున్నారు గ్యారంటీగల దొడ్డ రకము నకలు మందు వారి మెహరుకొరకు దర (Ordinary) రు 8 8 0 కొన్నివెలయా ఆగిన వాటికి (Special) రు 10 8 0 ప సీసా ప్రత్యేకము
గర్భనిరోధం
సంతానమక్కరలేనివారికి "ప్రెస్ ఫిల్బ్" (Regd No 266) 12 రోజులు చేసింపదగు శాస్త్రరీతిగా 6 సం॥ లకు గర్భము కలుగదు బహిష్టు మామూలుగా వొచ్చుటను చేయనవలసి చేసింది తృప్తి పొందియున్నారు గ్యారంటీగల దొడ్డ (Ordinary) రు 8 8 0 కొన్నివెలయా ఆగిన వాటికి (Special) రు 10 8 0 ప సీసా ప్రత్యేకము
SEENU & COMPANY
POST BOX NO 1638 MADRAS 1

జవాబు తెలియని ప్రశ్న

శ్రీ వా. స. మూర్తి

నరసయ్య ఇంట్లో ఆవేళ పెద్ద పోట్లాటే జరిగింది ఎవరి మధ్య అని అడుగుతారేమో ఇం కెవరి మధ్య?—భార్యాభర్తల మధ్యే ఆస్తి పోట్లాట్లు ఆవేళ కొత్తకాదు ఎప్పటినుంచో జరుగుతూనే ఉన్నాయి నరసయ్య ఆఫీసు పనితో అలసిపోయి, దారిలో అప్పులవాళ్ల నెల్లాగో తప్పించుకొని, ఇంటికి చేరేసరికి ఇంటావిడ కొంచమైనా జాలిలేకుండా ఇంట్లో అవి లేవనీ, ఇవి లేవనీ ఏక టాటీగా ఘోషపెడుతుంది అప్పు డతని ప్రాణ మేలా ఉసూరుమంటుందో చెప్పాలా? పెట్టాలీమీద విసుగుకున్నాడంటే, ఆమెను కసిరికొట్టాడంటే కొంత అర్థం లేకపో దని పించదూ? కాని, అటు అవతలి పక్షం మాట కూడా ఆలోచించాలి. తాను కనక ఈ సంసారం ఈడుకువస్తోంది కాని మరొకతె అయితే ఈ పాటికి ఏ నయోగ్యో, గొయ్యో చూసుకొనేది

అని ఇంటావిడ వాదం—అయ్యో రామ! ఇంట్లో ఒక్కవస్తువు సరిపోయే దుంటేగా. ప్రతి దానికీ ఇరుగు పొరుగువాళ్ళ దగ్గరనుంచి అరువు తేవడానికి తానెంతగా సిగ్గుపడి చచ్చిపోవలసి వస్తోందో ఆయన కేమైనా పట్టితేగా బ్రతికినందుకు ఒక్క ముద్దూ ముచ్చటా అంటూ చూస్తేగా. బండబతుకికోసమే బ్రతుకులా ఉంది—ఈ విధంగా ఆవిడకి ఆయన అంటే ఏనుగే ఇద్దరికీ ఏనుగు ఉండడంవల్ల ఇక పోట్లాటకేమి లోటు? అప్పుడప్పుడు ఇద్దరి విసుగులూ కలిసి మధ్య ఏ పావ మెరుగని పిల్లలమీద విరుచుకు పడడం కూడా కద్దు ఇది వరకు పోట్లాటలు జరిగినా ఆ నాడు జరిగినంత తీవ్రంగా ఎన్నడూ జరగలేదు.

అంత తీవ్రమైన పోట్లాటకు కారణం నరసయ్య భార్య ఆతనిని తండ్రిదగ్గరనుంచి ఆస్తి పంచుకురమ్మని చెప్పడం అతను వెంటనే గట్టిగా తిరస్కరించడం, ఆ పైన మాటమీద మాట పెరిగి అతను చేయి జేసుకునే వరకు దిగింది. నిజంగా నరసయ్య భార్యను కొట్టలేదు. కాని కోపంతో ఒళ్లు తెలియక ఆమె జుట్టుకొని ఒకటి రెండుసార్లు గట్టిగా విదల్చడం మాత్రం చేశాడు ఆవిడ రాగాలు ప్రారంభించింది నరసయ్య పళ్ళుకిరించి మళ్ళీ ఒకసారి ఆవిడను గట్టిగా గుంజివేసి దరదరా వీధిలోకి చక్కాపోయాడు. నాలుగడుగులు వేశాడో లేదో ఎక్కడినుంచోఅతని పిల్లలు సుందరం, రాధ పరుగెత్తుకువచ్చి అడ్డుపడ్డారు. "ఎక్కడికీ నాన్న? మేం కూడా వొస్తాం నాన్న" అంటూ ఇద్దరూ అతని కాళ్ళకు చుట్టుకున్నారు. ఆ విసుగులో అతనికి వెరొకటి వాయించి దూరంగా విసిరివేయాలనిపించింది. కాని ఆగాడు. "ఏం నాన్న, మేం కూడా షికారొస్తాం. నాన్నా." అన్నారు పిల్లలు ఆశతో చూస్తూ వాళ్ళ కింట్లో జరిగిన దేమీ తెలియదు అందువల్ల వాళ్ళ ఉత్సాహం వాళ్ళదే. వాళ్ళ చిన్నిమొగాలు చూసేసరికి నరసయ్య కోపం కొంత చల్లారింది "ఎక్కడికీ లేదర్రా" అన్నాడు. "కాదునాన్న ఎక్కడికీ చేతపోతే మమ్మల్ని షికారుకు తీసుకుపో, నాన్న" అన్నారు వాళ్లు సరే, కాళ్ళూ చేతులూ మొగం కడుగుకురండి నేనిక్కడే ఉంటాను" అన్నాడు నరసయ్య. వాళ్ళు తడుకుకుంటూ ఇంట్లోకి పరుగెత్తారు ఐదు నిముషాలలో బయటకు వచ్చారు. కాని ఈ మారు ముందుకు పోవడమ, మానడమ అని సందేహిస్తున్నట్లుగా మధ్యమధ్య ఆగుతూ మెల్లగా తండ్రి దగ్గరకు వచ్చారు తండ్రి మొగంలోకి చూసి తలవంచుకొని నిలబడ్డారు. వాళ్ళతో బయలుదేరబోతుంటే నరసయ్య కడపటివాడు, ఏడాది అప్పుడే నిండిన కన్నబాబు లోపలినుంచి దేకుకుంటూ వచ్చి వీధి తలుపు పట్టుకొని నిలబడి తండ్రి వైపు తన చిన్న చేతిని ఊపుతూ ఎగురుతున్నాడు. నరసయ్య పోయి వాడి నెత్తుకొని తలపు దగ్గరగా నెట్టి ముగ్గురితో పార్కుకు బయలుదేరాడు.

నరసయ్య ఒక సిమెంటు బెంచీమీద కూర్చొని చూస్తున్నాడు ఎదురుగా గడ్డిమీద పిల్లలు ఆడుకొంటున్నారు కోటలో రకరకాల వేషాలతో, రక రకాల మనుష్యులు—పురుషులు స్త్రీలూ, పిన్నలు పెద్దలూ—గుంపులు గుంపులుగా వీధి వీధిగా ఉల్లాసంగా తిరుగుతున్నారు ఎందరో దంపతులు ఎంతో ఆన్యోన్యంగా ఏవేవో చెప్పుకుంటూ నవ్వుకుంటూ ఒకరి మొగాలోకరు చూసుకుంటూ ఎగిరిపోతున్నారు వాళ్ళనందరినీ చూస్తూంటే నరసయ్య హృదయంలో ఏర్ప తీవ్రమైన అసూయా, విపరీతమైన బాధా లేచాయి తన స్థితి తలచుకొని ఆలోచనలో మునిగిపోతున్నాడు ఆలోచించిన కొద్దీ మరింత లోతుకు దిగబడి పోతున్నాడు అసలింత వరకు ఎలా గడుపుకు వచ్చానా అనే ఆశ్చర్యపడుచున్నాడతను. ఇకముందో? అది ఊహించడానికి ధైర్యం చాలడం లేదు ఎప్పటికప్పుడు సంసారపు చిక్కులతో సతమతమవుతున్న వాడికి ముందువెనుక లాలోచించే అవకాశమేముంటుంది? ఒక చిక్కు విడదీయబోతూంటే ఆ విడదీయడంలోనే మరికొన్ని చిక్కులు తగలుచుకుంటున్నాయి అసలీ చిక్కులే! తాను చేసిన బాకీలు తీర్చడమెలా? ఈనెల జీతంలో బాకీలు తీరుస్తే మళ్ళీ నెలాఖరులోగా మరిన్ని కొత్త బాకీలు చేయవలసి వస్తోంది ఈ బాకీలు అంతకంతకు పెరుగుతూనే వున్నాయి. అయినా ఇంట్లో అన్నిటికీ కొరతే తన జీవితంలో ఎన్నటికైనా ఈలోటు పూడ్చగలగడమంటూ ఉంటుందా? అది అసంభవంలా కనిపిస్తోంది ఊ ఎందుకీ బ్రతుకు! బ్రతికి నందుకేమి సుఖం పొందుతున్నానని వాడీ తనకు సుఖం లేకపోతే లేకపోయె, పోనీ తనవల్ల ఇతరులకేనా సుఖం కలుగుతోందాకి అదీ లేదు తనవల్ల తన భార్యకేమి సుఖం కలగడం లేదనేది సుస్పష్టమే. ఇంకెవరికి సుఖం కలుగుతుంది? ఎవరికీకలుగదు తనకూ సుఖంలేక, ఇతరులకీ సుఖం లేకపోయినప్పుడు తను బ్రతికి ప్రయోజనమేముంది? బ్రతికి రంటే నాకూ ఆనందం కలుగుతుంది" నరసయ్య ఒప్పుకోక తప్పలేదు అనుకుని కృతజ్ఞుడుగా వుంటూ నిన్నాడు మళ్ళీ ఆలోచనలో ఎన్నాడు ఇటువంటి పిల్లలనా కష్టాలపాలు చేయడం! చదువులు లేక చెడిపోయేటట్లు చేయడం!—తా నెంత ఘండాలపు ఆలోచన

అన్నిటికన్న ముందు సుఖంగా తనకీ బాధ లన్నీ తీరిపోతాయి చిక్కులన్నీ విడిపోతాయి ఏవీ ఉండవు—అతనికీ చావుమాట తట్టగానే ఏదో తరతో పాయం లభించినట్లే అయింది గుండెమీదనుంచి పెద్దభారం తొలగిపోయిన ట్లయింది చచ్చిపోవడమే మంచిదని దృఢమైంది ఎంత త్వరగా చచ్చిపోతే అంత మంచిది మరి ఎలా చచ్చిపోవడం? విషం త్రాగి చచ్చిపోతే- కాని విషం సంపాదించడమెలా? పోనీ ఏ బావిలోనోదుమికితే—గాడి తలుపులు లోపల బిగించుకొని ఉరిపోసుకుంటే—

కాలిమీద ఏదోపాకినట్లే ఉలిక్కిపడ్డాడతను తెరచి ఉన్నకళ్ళనే తెరచిచూశాడు ఏమీలేదు. కన్నబాబే అన్నా. ఆక్కా దగ్గరనుంచి డేకుకుంటూ తండ్రి దగ్గరకువచ్చి మోకాళ్ళు పట్టుకొనినిలబడి 'ఊ' 'ఊ' నవ్వుతూచూస్తున్నాడు నాల్కోప్పే బేబీలాంటి ఆకారంతో. ఒత్తుగా పెరిగి మొగం మీదకు చెదరిఎదురుతున్న జుట్టుతో, లోతులేర్పడనిపసి గుడ్లతో, పాల బుగ్గలతో. చిన్ని పెదవుల మధ్య నుంచి తొంగిచూస్తున్న కొత్తగా వచ్చిన క్రింది రెండు పళ్ళతో వాడిని చూస్తే ముద్దు పెట్టుకోకుండా ఎవరూ వుండలేరు. నరసయ్య కన్నబాబు నెత్తుకొని ముద్దు పెట్టుకుంటూ ఉండిపోయాడు. మళ్ళీ తన ఆలోచన జ్ఞాపకం వచ్చింది అన్నట్లు, తను చచ్చిపోతే ఈ కన్నబాబు మాసేమిటి? సుందరం. రాధ మాసేమిటి?—"అయ్యో. నేను చచ్చిపోతే నా పిల్లలేమవుతారు?"—ఇంతకు ముందు నే నీ సంగతి ఆలోచనేలేదు ఇప్పుడీ ప్రశ్న ఉదయించగానే అతని గుండె ఒక్కక్షణ మాగి మళ్ళీ దడ దడ కొట్టుకోసాగింది.

సుందరం, రాధ, కన్నబాబూ—ముగ్గురూ మూడు రత్నాలు అంత చెలాకీ పిల్లలూ, అంత చక్కని పిల్లలూ బహు అరుదుగా కనిపిస్తారు. సుందరం ఏడేళ్ళవాడు. మూడోక్లాసు చదువుతున్నాడు. క్లాసులో వస్తు మాష్టర్లకు ముద్దు శిష్యుడు రాధకు నాలుగేళ్ళు. ఇంకా బడికి పోవడం లేదు. కాని చక్కగా పాటలు పాడుతుంది కన్నబాబు కింకా మాటలురావు ముగ్గురూ పెరిగి పెద్దవారై చాలా గొప్ప వారవుతారని తండ్రి విశ్వాసం అందరి విశ్వాసమూను. ఇటువంటి పిల్లలు తను చనిపోతే ఏమయిపోతారు? తానున్నప్పుడే సంసారం గడవడ మింత కష్టంగా వుంటే తానుపోతే తన భార్య వాళ్ళనేం పోషించగలదు? వాళ్ల తినేందుకు తిండే లేక మాడి పోవలసివస్తుందేమో, కట్టుకుందుకు సరైన బట్టలేనా లేక నగుబాటు పాలు కావలసి వస్తుందేమో, వాళ్ళ చదువుల కవకాశమే ముటుంది చదువు లెరగక పెరిగితే తన పిల్లలు ఎందుకూ పనికిరాక కూలి చేసుగొనో, హోటళ్ళలో నర్వర్లగానో బ్రతకవలసి రావచ్చు చెడ్డ సావాసాలు పట్టి చెడిపోవచ్చు. రోగాల కెరగావచ్చు. అయ్యో! తన రాధకు పెళ్ళి చేయలేక తన భార్య ఏ కాటికి కాలు ఛాచుకున్న ముసలివాడికో అమ్మివేయవచ్చు. అవును. తను చచ్చిపోతే వాళ్ళు పడే దుర్గతికి ఇక అంతేమిటి? అయ్యో తన పిల్లలకేనా అంతగతి! తన పిల్లలేనా ముప్పెత్తుకొని బ్రతకడం. తన సుందరం రాధ, కన్నబాబూలకేనా ఆ గతి!

సుందరం మట్టితో ఇళ్లు కట్టుకున్నాడు రాధ అన్నకు నాయం చేస్తోంది కొందరు పిల్లలు వాళ్ళదగ్గరకు చేరారు. సుందరం వాళ్ళను పలకరించి ఇట్టే పరిచయంచేసి వేసుకున్నాడు. వాళ్లుకూడా చేతులు మట్టి చేసుకొందుకు సిద్ధపడ్డారు. సుందరం తను మూసేసి వాళ్ళచేత చేయిస్తున్నాడు పైనుండి పెత్తనం చేస్తూ ఇళ్లు ఎలా కట్టాలో చెపుతున్నాడు. ఆ పిల్లలంతా అతను చెప్పినట్టే చేస్తున్నారు, ఇళ్ళు తయారయి పోయాయి సుందరం కొద్ది దూరంగా నిలబడి తల కొద్దిగా ఒక పక్కకు వంచి పనినంతా పరీక్షిస్తున్నాడు ఇళ్ళు పూర్తి కావడం చూసి రాధ చప్పట్లు కొట్టూ నవ్వుతూ గంతులువేస్తోంది. చుట్టూ బెంచీలమీద నున్న జనం ఆ పిల్లలు చేసే దంతా కుతూహలంతో చూస్తున్నారు. ఒకరు సుందరాన్ని దగ్గరకు పిలిచి పేరడిగారు చెప్పాడు "నువ్వేం చదువుకున్నావు. ఏం చేస్తావు?" మొదలైన ప్రశ్నలడిగారు అన్నిటికీ తడుముకోకుండా ధైర్యంగా జవాబుచెప్పి వేస్తున్నాడు "నేను పెద్దబాబ్బాయిన తర్వాతే పెద్ద పెద్ద మేడలూ, బ్రిడ్జిలు కట్టిస్తాను ఇంజనీరై పోతాను" అంటున్నాడు సుందరం రాధ నుపిలిచి పేరడిగారు చెప్పింది "నువ్వేం చేస్తా" వన్నారు "నేను పాటలు పాడ్తాను, డాన్సు చేస్తాను" అంది ఏదీ చేయమన్నారు రాధ "టింకిల్ టింకిల్ లిటిల్ స్టార్" అంటూ పాడుతూ, కళ్లు తిప్పుతుంటూ, రెండు జడలూ ఎగరవేసికొంటూ నాట్యం చేయసాగింది వాళ్ళిద్దరి మాటలూ, చేష్టలూచూసి అక్కడ ఉన్న ఆడవారు కొందరు దగ్గరకు పచ్చి రాధను గట్టిగా ముద్దాడి, సుందరం బుగ్గమీద చిటికవేసి నవ్వుతూ వెళ్ళిపోయారు ఒక పెద్ద మనిషి లేచివచ్చి ఇద్దరి తలలమీద చేతితో రాసి ఇద్దరి చేతులలోనూ చెరొక రూపాయి పెట్టాడు నరసయ్య ఇదిచూసి కంగారుగా ఎదురెత్తుకు వచ్చి, "అదేమిటండీ, వద్దండి" అంటూ పిల్లలను రూపాయలు తిరిగి ఇచ్చివేయమన్నాడు వాళ్ల ఇచ్చివేయబోయారు కాని, ఆ పెద్దమనిషి పుచ్చుకోలేదు నరసయ్య బలవంతపెట్టాడు లాభంలేదన్నాడు "ఉంచండి బాబూ! నన్ను అనందమేనా పొందనీయండి" ఇంటివంటిపిల్లలు ఏదో మహాపుణ్యం చేసుకుంటే కాని పుట్టరు ఇటువంటి వారిని చూస్తే సాహాయ్యమొంతో పొంగిపోతుంది ఈ రూపాయలు పెట్టి వారికి కావలసినవి కొని పెట్టండి వాళ్ల ఆనందింపజేయండి" అన్నాడు నరసయ్య ఒప్పుకోక తప్పలేదు అనుకుని కృతజ్ఞుడుగా వుంటూ నిన్నాడు మళ్ళీ ఆలోచనలో ఎన్నాడు ఇటువంటి పిల్లలనా కష్టాలపాలు చేయడం! చదువులు లేక చెడిపోయేటట్లు చేయడం!—తా నెంత ఘండాలపు ఆలోచన

చిన్నకథ

ఆలోచించాడు తాను చచ్చి బాధలు తప్పించుకు పోదామనే చూశాడు కాని ఈ పిల్లలను దౌర్భాగ్యంపాలు చేస్తున్నానని ఆలోచించలేదు కదా! ఛీ, తానెంత స్వార్థపరుడు! వాళ్ళే తన కున్న మహాభాగ్యమన్న మాట మరచిపోయి ఎంతమందికో లేని మహాభాగ్యం తన కున్న మాట మరచిపోయి నిరాశకు లోనైపోయాడు ఎంత తెలివితక్కువ! వాళ్ళకోసమే బ్రతకాలి వాళ్ళకోసమే కష్టపడాలి వాళ్ళకు చదువులు చెప్పించి పైకి వచ్చేందుకు సమస్తావకాశాలు కలిగే టట్లు చేయాలి సుందరం తప్పక ఇంజనీరై పోతాడు, రాధ ఏ సినిమా తారో అయిపోతుంది కన్నబాబేమవుతాడో ఊహించడం కష్టం వాడూ గొప్పవాడవుతాడు వాళ్ళకు కావలసినదల్లా మంచి అవకాశమే ఆ అవకాశం లభించేవరకూ తాను కృషిచేయాలి ఆపైన వాళ్ళే పైకి రాగలరు గొప్పవారవుతారు. గొప్పవాళ్ళయి మనల్ని సుఖపెట్టారు అందువల్ల మనం వాళ్ళకే లోటూ లేకుండా చేసి మంచి చదువులు చెప్పించి పైకి తీసుకురావాలి"

"మన ఎత్తుకు అంత ఆశలు కూడానా ఏదో బ్రతికి బాగుంటే అంతే చాలుతెండి"

"కాదు లక్ష్మీ, మనవాళ్లు తప్పక గొప్ప వాళ్ళవుతారు వాళ్ళలో ఆ లక్షణాలున్నాయి మనం ప్రయత్నిస్తే వాళ్ళను పైకి తీసుకు రాగలం. మనం సగంమాత్రైనా వాళ్ళకే లోటూ లేకుండా చేయాలి."

"ఇంకా ఏంమాడగలం? ఇప్పుడు మాడడం లేదేమిటి! ఇంతగా మాడినా ఆడవుల తప్పడం లేదు! బాకీలు తప్పడంలేదు కష్టాలు తప్పడం లేదు అందుకే నేను మీ నాన్నగారి దగ్గరనుంచి ఆస్తి పంచుకురమ్మన్నాను నా సలహా మీకు గిట్టకపోయింది—నేనేదో అపాయిత్యం చేయమన్నట్లే!"

"ఏ పాపాయిత్యం చేయమన్నావని నే ననలేదు లక్ష్మీ. నీవే ఆలోచించు. శాంతంగా ఆలోచించు. పెంచి పెద్దచేసిన తండ్రి బ్రతికి వుండగానే ఆస్తి పంచుకురావడం ఏం బాగుంటుందో నీవే చెప్పు"

"లోకంలో ఎంతమంది పంచుకోవడం లేదూ మనకే వచ్చిందేమిటి ఈ చియమంటా"

"లోకం మాటేమోకాని నా కావని చేయ దానికి మనసొప్పడంలేదు లక్ష్మీ అయినా అక్కడ ఏమంత ఉందని పంచుకోవడానికి ఉన్నవి మూడెకరాలు గదా. వాటిమీద వచ్చేది వారికే సరిపోవడంలేదు కదా"

"ఎందుకు సరిపోదు? ఉన్నదంతా తెప్పించేయమని నేను చెప్పడంలేదు వాళ్ళకో ఎకరంన్నర ఉంటుంది దానిమీద వాళ్ళు కష్టపడంగా గడుపుకోవచ్చు. ఆమాత్రంలేని వాళ్లెంతమంది లేరు మనమంతు ఎకరంన్నరలో ఒక ఎకరం ఉంచుకుంటే మనకు కావలసిన తిండిగింజలు వస్తాయి ఆ అరఎకరం అమ్మితే బాకీలు తీర్చవచ్చు. ఏమన్నా మిగిలితే బ్యాంకులో వేసుకోవచ్చు—లేకపోతే ఏవస్తువో చేయించుకోవచ్చు—"

"మింగ మెతుకులు లేవు. మీసాలకు సంపెంగ నూనె అన్నట్లే ఉంది నీవు చెప్పేది లక్ష్మీ! "నగలు చేయించుకుంటే ఏం? ఎక్కడికీ పోవు గదా," "అయితే మనం బ్యాంకులో వేసుకుంటే, నగలు చేయించుకుంటే నేం, మా నాన్నగారి దగ్గరే వుంటేనేం? ఎలాగైనా ఆఖరికి మనకు దక్కేవేగా."

"అలాఅనుకొని ఊరుకుంటే ఆ ఎకరన్నరా కూడా మనకు దక్కకుండా పోతుంది"

నరసయ్యమనస్సు చిన్నబుచ్చుకుంది అయినా శాంతంగానే అన్నాడు

"మా నాన్నగారు హరించివేస్తారంటున్నావా, లక్ష్మీ? అంత స్వాతంత్రులనుకుంటున్నావా? ఇంతకీ నీవూ నేనూ గడియించేమీ నాశనంచేయడంలేదు మనం బాధపడడానికి మా నాన్నగారు ఆస్తి తగలబెట్టడంలేదు మా అక్కయ్య వైద్యానికెంత ఖర్చుపుచుదో తెలియదా లక్ష్మీ?"

"అందుకే నేను గోలపెట్టేది ఆ ఎకరన్నర కూడా దక్కదని!"

నరసయ్యకు చాలా కోపం వచ్చింది అక్కడనుంచి లేచి దూరంగా పోయాడు మళ్ళీ తన కోపం అణగదొక్కుకొని ఒక పెట్టెమీద కూర్చున్నాడు మెల్లగానే అన్నాడు: "ఏమిటా మాటలు లక్ష్మీ? మా అక్కయ్య వైద్యానికి ఖర్చు చేయడంకూడా తప్పేనా?"

"అయితే. ఎంతకాలమని పుట్టింట పడి వుంటుంది? ఆ తత్తరాంటికిపోతే వారే చేయిస్తారుకదా?"

"అది ఉంటే ఇంకేం? అక్కడ చూసే వా రెవరున్నారు? ఆఖరికి వుండేందుకు కొంపైనా లేదని తెలిసికూడా అలా అంటావేమిటి లక్ష్మీ? బావ పోతూపోతూ ఏదయ మాత్రం అప్పుగించి పోయాడు ఇక అక్కయ్య తండ్రి సంచన చేరక ఏంచేస్తుంది? చెట్టుకాయలు చెట్టుకు బరువా? కన్నకడుపుకు కొరుకుతినేనేం. కూతురైతేనేం? కూతురు రోగంతో పీకు కుంటూంటే చూస్తూ ఏతల్లి దండ్రులూ ఊరుకోగలరు లక్ష్మీ? కష్టంలో కూరుకునినాడుకోని తల్లిదండ్రి లెందుకు? ఆస్తి ఎందుకు?"

ఆతనివస్తి ఆతనిది ఆమెదృష్టి ఆమెది ఆమెకు ఆవిధ్దనే దృష్టిత్సు మరో దృష్టి లేదు ఆవిధ్దవల్ల ఆస్తిఅంతా పాడైపోతుందనే ఆమె బాధ అందువల్ల ఆతని భావాలు ఆమెకు అర్థం కాలేదు అంది: "నేనేం చెబుతున్నాను? అనిడను ఇంట్లోనుంచి తరిమివేయమన్నావా? వైద్యం చేయించనేకూడదన్నావా. అత్తవారింటగా ఈ తిప్పు లెందుకన్నానంతే ఇంతకీ ఎకరన్నరే కదా నేను ఎంచుకు రమ్మన్నది"

అతనికి చెడ్డ అసహ్యం వేసింది కోసం అంతకంతకు పెచ్చుబోకోంది ఆవూరే లేక పోలున్నాడు. అయినా తన పిల్లలను పైకి తీసుకు రావాలనే ఆశయం ముందుపెట్టుకొని గట్టి ప్రయత్నంతో కోపం అణచుకొంటున్నాడు విడికిళ్లు బిగించుకొని అన్నాడు:

"నిజంగా చెబుతున్నాను, లక్ష్మీ. మా నాన్నగారు బ్రతికి వుండగా నే నెన్నడూ ఆస్తిపంచమోను మా అక్కయ్యకు ఎంత ఖర్చయినా సరే వైద్యం చేయించమంటాను నీకేలా తెలుస్తుంది లక్ష్మీ మా అక్కయ్య అంటే నా కెంతప్రేమో మాఅమ్మకన్నకూడా ఎక్కువగా అక్కయ్య నన్ను పెంచింది నే నేమి చేసినా పెనకవేసుకొని వచ్చేది అందుకే మా అక్కయ్యస్థితి అలా అయిందంటే నేనెంత బాధపడుతున్నానో నీకెలా నమ్మబెప్పగలను. లక్ష్మీ? అక్కయ్య చిన్నప్పుడేమోకాని, పెద్దదైన తర్వాతనుంచీ నన్ను పెంచి నన్నాళ్ళు రోగిష్టిదర్తకు చాకిరితోనే సరియింది తరువాత తనకే రోగమాయె ఇంకసుఖమెక్కడా? అక్కయ్యబ్రతుకు అలా కష్టమయమై పోతూంటే మే మూరుకుంటే మనుష్యుల మనిపించుకుంటామా? ఎంతఖర్చయినా సరే అక్కయ్యకు కొంచెమేనా సుఖంకలిగితే అంతే చాలు—"

నరసయ్యకు మండిపోతోంది ఈ మనిషికి హృదయ మనేది వుందా అనిపించింది. తలవంచుకొని రెండు చేతులతో జుట్టు లాగుకుంటూ, పళ్ళు గట్టిగా అదిమిపెట్టుకున్నాడు అక్కడకన్న బాబు లేచాడు. తల్లికంఠాన్నిపోసం ఊ ఊ, అంటున్నాడు. కాని ఇద్దరూ కదలేదు నరసయ్యకు భార్యకు నచ్చకెప్పే ఉపాయమేమీ కనిపించలేదు. ఆఖరి ప్రయత్నం చేశాడు

"లక్ష్మీ, నీవు నాకు పరాయిదానివా? పరాయిదానివనేనా నేను నిన్నింతగా బ్రతిమాలేది? ఈ బిడ్డలు నీ బిడ్డలేనా? నాకు మాత్రం బిడ్డలు కారా? వీళ్ళకోసమేగదా నే నింత తాపత్రయ పడతూంటా. నేను మాత్రం సుఖపడుతున్నానా కొంచెమేనా ఆలోచించు, లక్ష్మీ? మా అక్కయ్య మన సంపాదనలకీ, ఖర్చులకీ అడ్డు రావడంలేదు అటువంటప్పుడు ఆమెకు మా నాన్నగారు వైద్యం చేయిస్తూంటే మనమెందు కడ్డుపడాలి మన శక్తి మీద మనం నిలబడాలి కాని, పెద్దవాళ్ళను బాధపెట్టి ఏం బాగుపడగలం?—"

లక్ష్మి మళ్ళీ మొదటికి వచ్చింది "వాళ్ళను బాధపెట్టమని ఎవరు చెప్పారు? ఆస్తి పంచుకున్నతతో లోకం తలకిందులైపోదు జాగ్రత్తగా గడుపుకుంటే ఎకరంన్నరమీద పల్లెటూర్లో హాయిగా గడుపుకోవచ్చు చేతనైన వైద్యమూ చేయించుకోవచ్చు ఏ వైద్యం చేసినా ఎలాగూ తగ్గే రోగం కాదు అటువంటి దానికిని మందుకోసమనీ డాక్టర్ల కోసమనీ అంతంతడబ్బు ఖర్చు చేయడమేమిటి—శక్తిని బట్టిపోవాలి అసలు వైద్యం చేయించుకోలేనివారు ఎంతమంది లేరు? వాళ్ళంతా ఏమవుతున్నారు? ఎవరి కర్మ వాళ్ళనుభవిస్తారు కాని—"

"ఆమె అనేమాట ఒక్కొక్కటి నరసయ్య హృదయంలో ఒక్కొక్క శూలంలా గ్రుచ్చుకుంది కోపం చరమసీమకు వెళ్ళిపోయింది. ఆ వేళంతో గుండె ఆతివేగంగా కొట్టుకుంటోంది లేస్తే ఏమి చేస్తాడో అతనికే తెలియదు పళ్ల పగిలేటట్టు నొక్కుకుంటూ, పిడికిళ్లు బిగించుకున్నాడు అక్కడ కన్నబాబు ఏడ్పు మొదలుపెట్టాడు. ఏడుస్తూనే దేకుకుంటూ అటు వస్తున్నాడు. అతని ఏడుపు విని నరసయ్య ఎత్తుకుందామని లేచాడు ముందు కొక అడుగు వేశాడో లేదో 'అబ్బా' అంటూ గుండెదగ్గర చేయి పెట్టుకున్నాడు అలాగే ముందుకు కూలిపోయాడు

నరసయ్య తన ఊహలలో మానవ ప్రయత్నాలను తలక్రిందులు చేసే మటనలు లెక్కలోకి తీసుకోలేదు నరసయ్య భార్య లక్ష్మీ తన వస్తువేమన్న ధైర్యంతోనే ఇంత కత నడిపింది. తన దనుకున్న వస్తువు ఇస్తే తనకు కాకుండా పోతుందని కలలో నైనా వూహించలేదు

భర్త అలా ముందుకు పడిపోవడం చూసి ఆమె ఒక క్షణం దిగ్భ్రమలో ఉండిపోయింది మళ్ళీ కంగారుగాలేచి అతనిదగ్గర కుకిలింది చేయి చూసింది. గుండె బాదుకోసాగింది

ఒక అంకం ముగిసింది ఇకముం దేమిటి? ఈ ప్రశ్నకు జవాబు మనకు తెలియదు. నరసయ్య భార్యకు అంతకన్న తెలియదు.

ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షల ఫలితాలు

రెండవ జాబితావుండదని విద్యామంత్రి వివరణ

మద్రాసు, జూన్ 20—"ఈ సంవత్సరం ఎస్. ఎస్. ఎల్. సి పరీక్షల ఫలితాలు నూటికి 30, 35 కన్న ఎక్కువలేదని విద్యార్థులు వస్తున్నవి గనుక రెండవజాబితాకాని, సప్లిమెంటరీ జాబితాగాని ప్రకటించే వుద్దేశం ప్రభుత్వానికి వుందా?" అని పత్రికావ్రతినిధులు ప్రశ్నించినందుకు విద్యాశాఖామంత్రి డాక్టర్ ఎం. వి. కృష్ణరావుగారు సమాధానంచెబుతూ, అలాంటి దేమీలేదన్నారు

రెండవ జాబితాను ప్రకటించే ఆలోచనే లేదని ఆయన స్పష్టపరిచారు.

వ్యాసపీఠం

శ్రీ దివ్యసూరిచరితం

(సంస్కృతం)

సంస్కృత ప్రాచ్యతాలలో అతి ప్రాచీనమైన జీవిత చరిత్ర లలిత విస్తరం. కాని అది బుద్ధుని తర్వాత రచితమైంది బుద్ధనాయకుని సమకాలంలోనే రచించబడిన జీవిత చరిత్రలలో ఈ దివ్య సూరిచరితమే మొదటిది

దీనిని రచించిన గరుడవాహన పండితుడు భగవద్రామానుజుల సమకాలికుడు, రామానుజుల కాలంవరకు ప్రతితిలో వున్న ఆళ్వారాచార్యుల చరిత్రలను, రామానుజుల చరిత్రను కనులార కన్నదీ, విన్నదీ—కాపార సూరి (బాయ్‌గైయార్) మొదలు రామానుజుల పరమపద జిగీమిషవరకు—ఈ కావ్యంలో వర్ణించాడు

అష్టాదశ సర్గాత్మకమైన ఈకావ్యం రచనా కాలంవరకు రఘువంశ శైలిలో, కొన్ని చోట్ల అభిమానంకొద్దీ దానిఅనుసరణగాకూడా నడిపింది

ఇది ప్రాచీనమే కాక, రామానుజుల సమకాలిక రచన గనుక ప్రామాణికం కూడా దీని తర్వాతనే 14 వ శతాబ్దిలో గురువరం ఎరా ప్రదానం తమిళ సంస్కృత మణిప్రవాళ శైలిలో రచితమైంది కావ్య దృష్టిలో నద్నా ప్రతివారూ చదువవలసినకావ్య మిది

దీని ముద్రణలో చిన్న పొరపా